తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
07 మే 2026
పేజీలు : 8
Follow :

# అర గంటలో అతలాకుతలం

- ఈదురు గాలుల వడగండ్ల వాన తెచ్చిన కడగండ్లు
- అధికారుల నిర్లక్ష్యం అన్నదాతలకు నష్టం
- వరి, మామిడి రైతులకు కోలుకోని దెబ్బ



**రాజాపేట, మే 6 (జనంసాక్షి):** రాజాపేట మండలంలో ఈదురు గాలుల వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపంగా మారింది. కోట్ల రూపాయల వరి మామిడి వంటలు ధ్వంసమయ్యాయి. చేతికొచ్చిన పంట డబ్బు రూపంలో ఇంటికి వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేసి రైతుల కుటుంబాల్లో మట్టి కొట్టింది. మంగళవారం రాత్రి అరగంట కురిసిన ఈదురు గాలుల వడగండ్ల వాన రైతులకు నష్టాన్ని కష్టాన్ని తెచ్చి పెట్టింది. అప్పులు చేసి ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట నాశనమైపోవడంతో రైతు కుటుంబాల్లో కన్నీరే మిగిలింది. అధికారులు నిర్లక్ష్యం పాలకులు పట్టింపు లేని తనం కారణమంటూ రైతులు శాపనార్థాలు పెడుతున్నారు. మంగళవారం రాత్రి 10: 30 నుండి 11 గంటల వరకు అరగంట పాటు అకస్మాత్తుగా భారీ ఈదురగాలుల వడగండ్ల వర్షం రావడంతో కోతకు ఉన్న వరి పంట నేలరాలిపోవడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాశులుగా పోసిన కుప్పలు నష్టాలను తెచ్చిపెట్టడం, మామిడి తోటలోని నేల కాయలతో పరిచినట్లుగా రాలిపోవడం జరిగింది. అదే రాత్రి అన్నదాతల కుటుంబం పంటల దగ్గరికి వెళ్లి చూసి మట్టిలో కలిసిన చేతికొచ్చిన పంట చూసి లబోదిబోమంటూ రోదించారు. అధికారుల పాలకుల పట్టింపులేనితనాన్ని విమర్శిస్తూ నోటికొచ్చినట్టుగా దూషణలు



చేశారు. ప్రధానంగా సింగారం గ్రామ పరిధిలో ఈ ప్రభావం ఎక్కువగా ఉండడంతో చేనులోని పంట, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న 150 కి పైగా ధాన్యం రాశులు, నర్సాపురం పరిధిలో మామిడి తోటలోని చెట్ల కాయలు రాలిపోవడం పరిస్థితిని చూసినవారు అయ్యో పాపం అన్నారు.




## దివ్యాంగుల చెంతకు
# సంక్షేమ ఫలాలు

### పారదర్శకంగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ
### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

వార్తా లోపలి పేజీలో

## ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు
# ప్రజాప్రభుత్వం ధ్యేయం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ జనంసాక్షి :** రాష్ట్రములో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదవారి సొంతింటి కల నెలవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాడు మిర్యాలగూడ మండలం తడకమల్ల గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద వాడి సొంతింటి కలను నిజం చేసేలాగా, ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రం లో ప్రజాప్రభుత్వం మొదటి విడతలో నియోజకవర్గా నికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల ను ఇవ్వనుందని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, మే 6,(జనంసాక్షి):** రైతు శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ రైతును రాజును చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు– మార్కెటింగ్ శాఖ ప్రగతి నివేదిక కార్యక్రమం

మిగతా 2లో



# ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యానికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూర్యాపేట మండలం రాయినిగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, తూకాలు, రవాణా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు.లారీలు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.రైతులు సైతం తమ ధాన్యాన్ని ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాల ప్రకారం కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పౌరసరఫరాలశాఖ అధికారులను ఆదేశించారు. గడువు లోగా ధాన్యం సేకరణ పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లాలు, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# వేలాది మంది భక్తుల సమక్షంలో కొలువుదీరిన మణికంఠుడు

### అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగిలేటి శీను వాసిరెడ్డి దంపతులు, కలెక్టర్ అంకిత్

**చంద్రుగొండ, మే 6( జనంసాక్షి ):** చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు గుంపెన పరిధిలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేలాదిమంది భక్తుల సమక్షున అంగరంగ వైభవంగా ఘనంగా వేదమంత్రాలు సాక్షిగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి కాస్త రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఆది నుంచి అయ్యప్ప స్వామి గుడి నిర్వహణలో తన వంతుగా ఆయన సహకారాన్ని అందిస్తూ నేడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనటం జరిగింది. వేలాది మంది భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,అధికారులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.





# దివ్యాంగుల చెంతకు సంక్షేమ ఫలాలు

## పారదర్శకంగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**యాదాద్రి, కరస్పాండెంట్ మే 7 (జనంసాక్షి)**
పారదర్శకంగా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో. వికలాంగుల కార్పొరేషన్.మరియు అలింకో (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా) వికలాంగులకు. వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వికలాంగులకు ప్రభుత్వం ద్వార దఫా దఫాలుగా పంపిణీ చేస్తున్నామని .ఇంకా పరికరాలు రాని వారు బాధ పడొద్దని త్వరలో మిగిలిన దివ్యాంగులకు అందరికి లబ్ది చేకూరేటట్లు చూస్తానని తెలియజేశారు.

**దివ్యాంగుల రక్షకుడు రేవంత్ రెడ్డి...**
**తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

దివ్యాంగుల రక్షకుడు రేవంత్ రెడ్డి అని తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి అని రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగురాలు రజనీకి ఉద్యోగం కల్పించే ఫైల్పై తొలి సంతకం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్స్, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం, రాజీవ్ యువ వికాసంలో ఐదు శాతం రిజర్వేషన్ లని దివ్యాంగుల సంక్షేమ ఆత్మగౌరవ ప్రతీక రేవంతన్న కల్పించారని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా వివాహ ప్రోత్సాహక బహుమతి కింద రూపాయలు రెండు లక్షలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ప్రస్తుతం 40 శాతం వైకల్యం ఉన్నవారికి కూడా స్కూటీలతో పాటు ఉపకరణాలు వాహనాలు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించడంలో భాగంగా, వరంగల్ కు చెందిన పారా అథ్లెట్ జివాంజి దీప్తి ఒలంపిక్స్ లో పథకం సాధించిన సందర్భంగా రూపాయలు ఒక కోటి నగదు బహుమతితో పాటు ఉద్యోగం 500 గజాల ఇంటి స్థలం కూడా ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకి శస్త్ర చికిత్సలు చేసి సాధారణ వ్యక్తులుగా మార్చడం కోసం ఒక యజ్ఞం లా బాల భరోసా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగును నింపుతూ రక్షణ కవచంలా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగుల రక్షకుడని అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం మంచి పరిణామం అని దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, గ్రంథాలయ సంస్థల ఛైర్మెన్ శ్రీ అవేజ్ చిస్తి, ఐఓసీఎల్ ఈడి డి ఎస్ రావు, సిడిపిఓలు వెంకట రమణ, శైలజ, స్వరాజ్యం, నాజీ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది. అలింకో సిబ్బంది పాల్గొన్నారు



# ఎర్రని వెలుగులతో థలసేమియా బాధితులకు భరోసా..

- **'లైట్ అప్ రెడ్' పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ దివాకర టి.ఎస్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
రక్తం లేక వాడిపోతున్న తలసేమియా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు. మే 8న 'ప్రపంచ తలసేమియా దినోత్సవం' నిర్వహించనున్న సందర్భంగా ఖమ్మం తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ రూపొందించిన 'లైట్ అప్ రెడ్' అవగాహన పోస్టర్‌ను ఆయన బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కలెక్టర్‌ను కలిసి, హైదరాబాద్, ఖమ్మం కేంద్రాల ద్వారా వందలాది మంది బాధితులకు తాము అందిస్తున్న ఉచిత రక్తమార్పిడి సేవలు, వైద్య సహాయం గురించి వివరించారు. తలసేమియా రహిత సమాజం కోసం సొసైటీ చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తలసేమియా బాధితులకు సమాజం అండగా ఉందనే ధైర్యాన్ని ఇచ్చేందుకు ఈసారి వినూత్నంగా 'లైట్ అప్ రెడ్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మే 7, 8 తేదీల సాయంత్రం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, ఇళ్లను ఎరుపు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ ఎర్రని కాంతులు బాధితుల పట్ల మన సంఘీభావాన్ని చాటడమే కాకుండా, వ్యాధి నివారణపై ప్రజల్లో గొప్ప ఆశను, అవగాహనను కలిగిస్తాయని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ పిలుపుకు స్పందించి, ఎర్రని దీపాలు వెలిగించి బాధితుల కుటుంబాల్లో భరోసా నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

మణుగూరు,మే 06 (జనంసాక్షి):
ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మణుగూరు క్యాంప్ కార్యాలయ ఆవరణలో అభిమానులు కార్యకర్తలు నాయకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అనంతరం అధికారులు సర్పంచులు ఉప సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. పట్టణంలోని సురక్ష బస్టాండ్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు ఫ్లెక్సీలు, కటౌట్ కట్టి తన అభిమానం చాటుకున్నారు.. నాయకులు కార్యకర్తల అభిమానులకు స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నా పుట్టినరోజు సందర్భంగా రక్తదానం, పండ్లు పంపిణీ, అన్నదానం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.













# రైతు శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న తో కలిసి హాజరై మాట్లాడారు, ముందుగా మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతోపాటు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేశారు. అదే విధంగా రైతులకు గోధుమ వరి మరియు ఇతర పంటల సాగు పద్ధతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పాటించాల్సిన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు, అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు, రైతు బీమా, పంట రుణాలపై పూర్తి సమాచారాన్ని రైతులకు అందించారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల మేలు జరిగేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రూ. లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరి వేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి, మద్దిరాల,నూతనకల్, తహసిల్దార్ లు దయానందం, సబిత, నూతనకల్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు, మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేష్ కుమార్,ఏఈఓ లు, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి, పచ్చిపాల వెంకన్న, నల్లు రామచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి: సిపిఐ

**మణుగూరు, మే 06 (జనంసాక్షి):**
పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో డీజిల్ పెట్రోల్ గ్యాస్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కేంద్రం చర్యలు చేపట్టాలన్నారు. కమర్షియల్ గ్యాస్ ధరలు అధికంగా పెంచారని దీనివల్ల సామాన్య ప్రజలపై భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కమర్షియల్ సిలిండర్ ధరలు పెంచడం వల్ల చిన్న చిన్న హోటల్లు రెస్టారెంట్లు విపరీతంగా ధరలు పెంచారని అన్నారు. యుద్ధ కారణంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరిగాయని ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో కొరత లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లా రెడ్డి , దుర్గాల సుధాకర్ సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి సాగునీటి రంగానికి 'తుమ్మల' భరోసా

### మంత్రి తుమ్మలకు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి,మే 6 (జనంసాక్షి):** కామేపల్లి మండలంలో శాశ్వత సాగునీటి సమక్ష పరిష్కారం కొరకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుకు కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు మండల మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం,మాజీ పీఎస్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్ ఎం రవి, మాజీ ఎంపీటీసీ గబ్రు నాయక్ తదితరులు మంగళ వారం నాడు హైదరాబాదులోని తన నివాసంలో స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రైతులకు సాగునీటి రంగానికి పెద్ద పీఠం వేశారు.తన ఆలోచనకు తగ్గ బలాన్ని ఇచ్చే బుగ్గ వాగు ఎడమ వరద కాలువ పనులు సవరించిన శ్రీకారం చుట్టారు తన అంచనాలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం ముద్ర వేసి తెలియ జేయుటకు, సహకరించిన మంత్రి



వర్గనికి కామేపల్లి మండలంలోని 25 కుంటలకు 2019 ఎకరాల ఆయకట్టుకు 24 గ్రామాలకు పూర్తిస్థాయిలో వ్యవసాయ రైతులకు సాగునీటి సమస్యకు పరిష్కారం, మార్గం చూపించి న్యాయం చేసిన మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రఘునాథపాలెం మండలంలో మొత్తం 13 గ్రామాలకు 31 చెరువులు బుగ్గ వాగు ద్వారా సాగునీరు నిండే అవకాశం ఉందని,దీని ద్వారా సాగునీటి రంగానికి శాశ్వత పరిష్కారం చూపిన తుమ్మల కృషి పట్టుదలకు కామేపల్లి మండల ప్రజలు వారి మేలును ఎప్పటికీ మరచిపోరని, వారు అన్నారు అంతేకాకుండా గతంలో కూడా కామేపల్లి మండలంలో అనేక రోడ్లతో పాటు, ఇల్లందు నియోజకవర్గంలో అద్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని చూసి, నక్సలిజం ప్రాబల్య ఏజెన్సీ ప్రాంతాలలో, ఎవరు చేరుకోలేని ప్రాంతాలలో కూడా ధైర్యంగా ప్రాణాలకు తెగించి పర్యటించి రోడ్లు వేయించిన ఘనత వారికే దక్కిందని వారు తెలిపారు.అలాగే కామేపల్లి మండ లానికి సమస్యలు చాలా ఉన్నాయని వివరించగా.ఆ సమస్య నుండి బయటపడే దిశగా అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు కార్యక్రమాల ద్వారా చేపట్టే విధంగా తను చొరవ చూపాలని మంత్రిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా కోరారు

# చేసేది చిన్న ఉద్యోగం నిజాయితీలో నిలువెత్తు నిదర్శనం!

- ○వివాహ వేడుకల్లో పోగొట్టుకున్న బంగారం అప్పగించిన వైనం!
- ○సత్తుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘటన
- ○పలువురు ప్రశంసలు అందుకుంటున్న ఈలప్రోలు రామ్మూర్తి

**అన్నపురెడ్డిపల్లి మే 6 ( జనంసాక్షి )**
ఆయన ఒక కల్యాణ మండపం లో గుమస్తా గా విధి నిర్వహణలో ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకునే వ్యక్తి అంతేకాకుండా ఏదైనా ప్రమాదం జరిగిన స్పందించే వ్యక్తి అటువంటి వ్యక్తికి అదృష్టం వరించినప్పటికీ నిజాయితీగా తను పోగొట్టుకున్న ఆభరణాన్ని తిరిగి అప్పుజెప్పి ప్రశంసలు పొంది పలువురు చేత శభాష్ అనిపించుకున్న వ్యక్తిత్వం వివాహ వేడుకల్లో పోగొట్టుకున్న ఆభరణాన్ని తిరిగి బాధితులకు అందించడంతో తన గొప్పతనాన్ని నలుగురికి పంచే విధంగా నలుగురు మాట్లాడుకోవడం ఈలప్రోలు రామ్మూర్తి కే సాధ్యమని తేటతెల్లమైంది ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఈనెల రెండవ తేదీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వేంసూరు మండలం వేమవరం గ్రామానికి చెందిన రమేష్ గారి కుమారుడు వివాహం జరిగిన విషయం తెలిసిందే అటువంటి కుటుంబానికి చెందిన మూడు తులాల బంగారం అనుకోకుండా పోవడం పలు ప్రదేశాల్లో వెతికిన కనిపించకపోవడంతో నిరాశపడిన రమేష్ ఆశలు





వదిలేసుకోవడం జరిగింది. విధి నిర్వహణలో ఉన్న వాచ్మెన్ ఈలప్రోలు రామ్మూర్తి ఎంతో జాగ్రత్తగా కళ్యాణ మండపం నందు భద్రపరిచిన సామాన్లతో పాటు గుడిమెట్లు వంటి ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలన చేయడంతో రామ్మూర్తి కంటపడటంతో భీమవరం గ్రామానికి చెందిన రమేష్ సమాచారం అందించి అందించడంతో బాధితులు దాని విలువ సుమారు మూడు నుంచి ఐదు లక్షల రూపాయలు చేస్తుందని ఇటువంటి వాటిని నిజాయితీగా అందించటం కొందరికే సాధ్యమని నిజాయితీగా చాకలి వృత్తి లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్న చిరు ఉద్యోగి నిజాయితీని పలువురు ప్రశంసిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహా పునః ప్రతిష్ట

### ఎస్సీ కాలనీలో మారుమోగిన అమ్మవారి నామస్మరణ -భక్తులకి మహా అన్నదానం

**కామేపల్లి,మే 6 (జనంసాక్షి):**
మండల కేంద్రమైన కామేపల్లి ఎస్సీ కాలనీలో శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవ కమిటీ నేతృత్వంలో బుధవారం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లి విగ్రహా పున ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగింది విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను పురస్కరించుకొనిగత మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో అవధానులు శ్రీ మహంకాళి రాజశేఖర్ శర్మ నేతృత్వంలోని ఆరుగురు పురోహితులచే మూడు రోజులుగా పుణ్యాహవాచనము రక్షాబంధనం దీక్ష ధారణ మంటపారాధన మంత్రపుష్పం విశేష పూజలు నిర్వహించారు బుధవారం గణపతి పూజ మూలమంత్ర హోమం రత్న న్యాసభీ బీజాన్యాస ధాతున్యాస యంత్ర ప్రతిష్ట అమ్మవారి పంచ అమృత అభిషేకాలు నిర్వహించారు భక్తులు అమ్మవారి నామం స్మరణ మధ్య విగ్రహా ప్రతిష్ట కన్నుల పండుగ వైభవంగా జరిగింది అనంతరం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీలో బంధువులు మిత్రులు దూర ప్రాంతాల నుంచి అనేకమంది



తరలి రావడంతో కాలనీ అంతా పండగ వాతావరణం నెలకొంది అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాల్లో ప్రవంఖలం మహంకాళి రామ నర్సయ్య ఆతోటి అచ్చయ్య అర్జున్



నాయక్ సీతారాములు పాప్యా నాయక్ బండి నరసింహారావు శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవ కమిటీ సభ్యులు చెన్నయ్య రాంబాబు వెంకన్న రాజు వెంకటేశ్వర్లు మధు గణేష్ మేదర బిక్షం ముత్తయ్య కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ప్రజా పాలన - ప్రగతి -ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవం లో భాగంగా వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖ ల ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అను బంధ రంగాల బ్యాంకులు,సహకార శాఖల బ్యాంకుల ఆధ్వర్యంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంట రుణాలు అందించి సహకార రంగాలు ఎఫ్ వి ఏ ల ద్వారా రైతులకు సేవలను అందించడంతో పాటు పంటలకు మార్కెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులకు సకాలం లో తక్కువ వడ్డీతో సకాలంలో రుణాలు అందించడం పాటు వాటిని వారు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుకునేలా రైతులను చైతన్యం చేయడంతో పాటు వారికి భూసార పరీక్షలు చేసి సేంద్రియ సాగు వైపు వారిని మళ్లించాలన్నారు. పంట మార్పిడి విధానాలపై వారికి అవగాహన కల్పించి అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వ్యవసాయ సహాయసంచాలకులు రుశేంద్రమణి, ఎంపీడీవో శేషగిరి శర్మ,, సహకార అసిస్టెంట్ రిజిస్టార్ కృష్ణ నాయక్, ఏఎంసీ సెక్రెటరీ వెంకన్న, సీసీ బ్యాంకు మేనేజర్లు కందుకూరి అలివేలు, సుగుణకుమార్ వివిధ మండలాల వ్యవసాయా ధికారులు, సహకార శాఖ అధికారులు, చైర్మన్లు, సీఈఓల జిల్లా అధ్యక్షులు పడిగపాటి వెంకట్ రెడ్డి, సీఈఓలు వెంకట్ రెడ్డి, సతీష్, సైదులు, రోహిత్, ఏఈవోలు అజ్మీరా సైదులు, నాయక్, రమేష్ నాయక్,షఫీ తదితరులున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే సామాన్యుడికి సొంత ఇల్లు!

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట మే 6 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట మండలం లోని మాసాయిపేట, కంటంగూడెం, పెద్ద కందుకూరు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య.మాసాయిపేట గ్రామానికి చెందిన కళ్లెం బాలమణి, కంటంగూడెం గ్రామానికి చెందిన కవిత బాలకిషన్, పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన వట్టిపల్లి భరత్, రుద్ర నిర్మల వెంకటేష్ లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి పట్టు బట్టలు అందజేసి, యాట పొట్టేలు బహుమతిగా ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక మంది నిరాశ్రయులకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించబడు



తోందని అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కలగాలని ప్రభుత్వం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే కాకుండా సమాజంలో ఆర్థిక, సామాజిక స్థిరత్వాన్ని పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యంగా ఉండాలంటే వ్యర్థాలను కాల్చొద్దు

**వలిగొండ,మే 6 (జనంసాక్షి)**
ప్రొఫెసర్ జయశంకర్ రాజేంద్రనగర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు .ఇందులో భాగంగా మండలంలోని పొద్దుటూరు గ్రామం రైతు వేదిక లో నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు శ్రీలత, శ్రీదేవి , శ్రీధరు పాల్గొన్నారు. డాక్టర్ శ్రీలత ఏరువాక శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులకు వివిధ పంట లోని ఎరువుల యాజమాన్యంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలను అలాగే సుస్థిర ఆదాయం సమకూర్చుకునే మార్గాలను వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియ దున్ని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాల్సిందిగా పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ వానాకాలంలో సాగు చేసే ఎనిమిది రకాల వరి వంగడాల గురించి రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. శ్రీదేవి శాస్త్రవేత్త మాట్లాడుతూ పురుగు మందులు వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంజనీ దేవి మండల వ్యవసాయ అధికారి, కళ్యాణి వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ దుబ్బ దానయ్య, ఎదులగూడెం గ్రామ సర్పంచ్ కొంతం శ్రీను,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోత్కూరులో సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డికి ఘన స్వాగతం



**మోత్కూరు మే 6 (జనంసాక్షి)**
మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మోత్కూర్ కు విచ్చే సిన సందర్భంగా స్థానిక తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మోత్కూరు మండల అధ్యక్షులు చింతల నర్సయ్య గెస్ట్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనకు ఆత్మీయంగా ఆహ్వానం తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు న్యాయం చేయడంలో కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, పాల్గొని కమిషనర్‌ను సన్మానించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.




# ప్రభుత్వ భూమిలో యూనిట్ కార్యాలయం

## ఎంవీఐ జిలాని షేక్

**కోదాడ టౌన్ మే 6 (జనంసాక్షి)**
ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని తమ్మరలో కొనసాగుతున్న యూనిట్ కార్యాలయాన్ని గుడిబండలోని ప్రభుత్వ భూమికి మార్చు తున్నట్లు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలాని తెలిపారు.తమ్మరలో ఉన్న కార్యాలయం ప్రజలకు రాకపోకలలో ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, సులభంగా చేరుకునేలా మరియు మెరుగైన వసతులు కల్పించే ఉద్దేశంతో గుడిబండలోని ప్రభుత్వ స్థలంలో కొత్తగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ మార్పుతో కోదాడ మరియు హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలకు సేవలు మరింత సులభంగా,వేగంగా అందుబాటులోకి వస్తాయని జిలాని షేక్ తెలిపారు.అలాగే,ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయడం వల్ల దీర్ఘకాలికంగా మెరుగైన సదుపాయాలు కల్పించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఇకపై అన్ని అధికారిక కార్యక్రమాలు గుడిబండలోని కొత్త కార్యాలయం నుంచే నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఈ మార్పును వినియోగించుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిజెపి బహిరంగ సభను జయప్రదం చేయండి :పాశం భాస్కర్


**వలిగొండ,మే 6 (జనంసాక్షి)**
వలిగొండ మండల కేంద్రంలో బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాశం భాస్కర్ పాల్గొని .అనంతరం మాట్లాడుతూ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే భారీ బహిరంగ



సభకు వలిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నీ ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుటకు ఈ 10 తేదీన సుమారు 7,152 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజులలో తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, అదేవిధంగా తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు కందుల తానేష, మంద నరసింహ, రాస వెంకట్, మైసొల్ల రామ నర్సు ,మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు లింగస్వామి గౌడ్, గంగ దారి దయాకర్, పిన్నింటి నరేందర్ రెడ్డి ,మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వార్డ్ మెంబర్ దంతూరి అరుణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామచంద్రం, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు వట్టి పల్లి సంతోష్, సైదుల్ రెడ్డి, రాజేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి..

**యాదగిరిగుట్ట మే 6 (జనంసాక్షి)**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు వేనీ నరేందర్ రెడ్డి. స్వస్తి వచనంతో వారికి కి స్వాగతం పలికిన ఆలయ పండితులు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వేం నరేందర్ రెడ్డి దంపతులు. వారితో పాటు పూజలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. స్వామి వారి దర్శనానంతరం ఆలయ ముఖమండపం నందు వేద ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు . అనంతరం వారికి స్వామివారి ప్రసాదం, ఫోటో అందజేసిన ఆలయ ఈవో భవాని శంకర్.



# ఉచిత వైద్య శిబిరాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

**○సర్పంచులు అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఇడెం రాదా శ్రీనివాస్**

**○సిరిపురంలో నేతన్నకు ఆరోగ్య భరోసా ఉచిత వైద్య శిబిరం**

**రామన్నపేట, మే 6 (జనంసాక్షి):**
నేతన్నకు ఆరోగ్య భరోసా ఉచిత వైద్య శిబిరాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఇడెం రాధా శ్రీనివాస్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు లో భాగంగా బుధవారం రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామం చేనేత సహకార సంఘం భవనము నందు చేనేత కార్మికుల కొరకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ లు అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఇడెం రాధా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ క్యాంపు లో 111 మందికి వివిధ రకముల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 14 మందిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముదుదుడ్ల అనుష రమేష్,



సొసైటీ డైరెక్టర్ గుండు రాజు, సంగిశెట్టి వెంకటమ్మ, కార్యవర్గ సభ్యుడు రాపోలు రమేష్, వార్డు మెంబర్ కృష్ణమాచారి, పున్న వెంకటేశం, గ్రామ పెద్దలు పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ విజయ్, ఎముకల వైద్యులు డాక్టర్ రవి, కంటి వైద్యులు డాక్టర్ సోనాలి భరద్వాజ్, చౌటుప్పల్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, అప్తాలామి క్ ఆఫీసర్స్ డి. పద్మ, గాయత్రి, మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



# కోట్లాది పథకాలు తెచ్చా

## అధికారుల పనితీరుతోనే ప్రభుత్వానికి పేరు

**కారేపల్లి, మే06(జనంసాక్షి) :**

వైరా నియోజవర్గంలో కోట్లాడి పథకాలు తెచ్చానని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేధికలో సహకారశాఖ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపాలన - ప్రగతి నివేదిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమాన్ని సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో అత్యధికంగా మొక్కజన్న సాగు జరిగిందని మంత్రులు, అధికారులతో కొట్లాడి కొనుగోలు కేంద్రాలు సాధించానన్నారు. ఇతర జిల్లాలకు మొక్కజన్నలు ట్రాన్స్‌పోర్ట్ చేయటంతో లారీ కొరత ఏర్పడిందని, దానికి నిరుపయోగంగా ఉన్న అప్పాయిగూడెం గోదాంను తెరిపించి ట్రాక్టర్ల ద్వారా గోదాంకు తరలించే ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా వ్యవసాయశాఖ, సోసైటీ అధికారులు, సర్పంచ్‌లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బ్యాంకులను వినియోగించుకోని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. సక్రమంగా రెన్యూవల్ చేసుకోనిప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు. అధికారులు సూచించినట్లు పంటల మార్పిడి చేసుకోవాలని, పామాయిల్ పంటను వేసుకోవాలన్నారు. కొణిజర్లలో పామాయిల్ ఫ్యాక్టరీ మంజూరు చేయించినట్లు తెలిపారు. అధికారుల పని తీరుతోనే ప్రభుత్వానికి పేరు వస్తుందన్నారు. రైతు రుణమాఫీ 85 శాతం పూర్తి అయిందని, సాంకేతిక కారణాలతో 15 శాతం పూర్తి కాలేదన్నారు. బ్యాంకర్లు రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణిలో ఇబ్బందులు సృష్టించవద్దని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ గుడివాడ మేరి, ఏవో బీ.అశోక్‌కుమార్, సర్పంచ్‌లు దండు ప్రవీణ్, దారావత్ హేమలతబాలాజీ, బానోత్ హీరాలాల్, మాలోత్ బావుసింగ్, దారావత్ మంగీలాల్ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, కొత్తూరి రామారావు, మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, బ్యాంకు మేనేజర్లు బాల రవికుమార్, బొల్లు హనుమంతరావు, తోటకూరి రాము, రవీందర్‌నాయక్, కొంగర వేణు, ఏఈలు వెంకన్న, నాగయ్య, రాజశేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్షత లేని సమాజం కమ్యూనిస్టులు కర్తవ్యం

## గుంపెళ్ళగూడెంలో సీపీఐ(ఎం) కార్యకర్త వీరబాబు వర్ధంతి

**కారేపల్లి, మే06(జనంసాక్షి) :**

కుల, మత, ప్రాంత, ఆర్థిక అసమానతలు, వివక్షత లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల కర్తవ్య మని సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అన్నారు. బుధవారం గుంపెళ్ళగూడెంలో సీపీఐ(ఎం) కార్యకర్త ఎర్రబెల్లి వీరబాబు 18వ వర్ధంతికి జరిగింది. ఈ సందర్భంగా వైరా డివిజన్ సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కే.నరేంద్ర మాట్లాడుతూ భారతదేశంలో జీవిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం, సంపదను అనుభవించే హక్కు కల్పించటం కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఎన్నికలు కేవలం తంతు మాత్రమేనని ప్రజాస్వామ్య బద్దంగా జరగటం లేదన్నారు. అవకతవకలు, ప్రలోభాలు కల్పించకుండా ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించుకొనిననాడు, దామాషా పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పుడు నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. రాజ్యాంగ బద్ధంగా స్వతంత్రంగా పని చేయవలసిన ఎన్నికల కమిషన్‌ను బీజేపీ ప్రభుత్వం తమ జేబు సంస్థగా మార్చారన్నారు. ప్రజలను చైతన్య పరచడమే కమ్యూనిస్టుల కర్తవ్యమని, సమస్యలపై పోరాడడం ఎర్రబెల్లి వీరబాబు కి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అంతకు ముందు వీరబాబు స్తూపం వద్ద సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు గుర్రం వెంకన్న, శాఖ కార్యదర్శి పాపిని నాగేశ్వరరావు, నాయకులు పొట్లకాయల రమేష్, కే.కోటయ్య, కావేటి రాములు, బత్తుల సర్వయ్య, ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు, జీవిత వీరబాబు, వీరబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# తులకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం

○చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొండపల్లి శేఖర్ రెడ్డి
○ప్రభుత్వ ఆదేశాలతో సోసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**చింతకాని, మే 06 (జనంసాక్షి)**

చింతకాని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గాన్ని తిరిగి కొనసాగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు బుధవారం సొసైటీ చైర్మన్‌గా కొండపల్లి శేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.గతంలో బాధ్యతలు నిర్వహించిన పాలకవర్గాలనే కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఆయన తన సభ్యులతో కలిసి కార్యాలయంలో తిరిగి పాలనను ప్రారంభించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రైతులకు సొసైటీ ద్వారా అందాల్సిన అన్ని సదుపాయాలను సకాలంలో అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సమయంలో రైతులు ఎరువులు, విత్తనాలు లేదా రుణాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు సూచించారు.ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.రైతుల నుండి పంట సేకరించే ప్రక్రియ వేగవంతం చేయాలని, కేంద్రాల వద్ద తాగునీరు,నీడ వంటి కనీస వసతులు ఉండాలని సిబ్బంది రైతులతో సమన్వయం చేసుకుంటూ సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో శ్రీనివాస రావు, సిబ్బంది,వివిధ గ్రామాల పాలకవర్గ సభ్యులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 8న కోటమైసమ్మ ఆలయ దుకాణాల వేలం

**కారేపల్లి, మే 06 (జనంసాక్షి) :**



ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆలయ దుకాణాల వేలం పాటను ఈనెల 8వ తేదిన ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు, ఆలయ ట్రస్టీ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు లు తెలిపారు. ఆలయ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు అద్దెకు ఇవ్వటానికి, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఈ ఏడాది జూలై మాసం నుండి 2027 మే 2027 వరకు ఒక ఏడాది పాటు లీజుకు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆలయంకు చెందిన షాపు నెం.1,2,3,4,5,6,7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలంపాట ద్వారా ఇవ్వటం జరుగుతుందన్నారు. మే 2026 నుంచి ఏప్రిల్ 2027 వరకు షాపులకు లైసెన్స్ కాలపరిమితి 12 నెలలు మాత్రమే ఉంటుందని తెలిపారు. 12 నెలల షాపు కిరాయి మొత్తం సొమ్మును వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు. చెల్లించిన డిపాజిట్ తిరిగి ఇవ్వటం జరగదన్నారు. వివరాలకు కార్యాలయంను సందర్శించాలని తెలిపారు.

# హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్

**మునగాల, మే6(జనంసాక్షి):**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాసనసభ పక్ష ఉప నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను పార్టీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని, ఉదయం 10 గంటలకు మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజల అనంతరంకోదాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలనందు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికి ఆయన పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై కలెక్టర్‌తో ఫోన్‌లో మందుల సామేల్ చర్చ?

## రైతు వారోత్సవంలో సమస్యలకు వెంటనే స్పందన

**మోత్కూరు మే 6(జనంసాక్షి)**



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమా నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన మందుల సామేల్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో ఫోన్‌లో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై చర్చిస్తూ, వెంటనే సమస్యను పరిష్కరించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం దిశగా కీలకంగా నిలిచింది.

# వైభవోపేతంగా కుంభాభిషేక పర్వము.. పునీతమైన పుణ్యక్షేత్రం

- భక్తితన్మయత్వంలో భక్తజనం
- శిఖర దర్శనం.. పాప వినాశనం: వైభవంగా సాగిన మహా కుంభాభిషేకం
- వేదమంత్రాల సాక్షిగా.. ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతున్న దేవాలయం
- మహా కుంభాభిషేకం.. మారుమోగిన గోవింద నామస్మరణ





**అన్నపురెడ్డిపల్లి, మే 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లోక కల్యాణార్థం తలపెట్టిన మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ పవిత్ర క్రతువు భక్తుల హృదయాలను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.

**శాస్త్రోక్తంగా కుంభాభిషేక క్రతువులు**
బ్రహ్మ ముహూర్తం నుంచే అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణల నడుమ హోమగుండాల వద్ద జపాలు, విశేష హోమాలను నిర్వహించారు. అనంతరం చినజీయర్ స్వామి వారి హస్తాల మీదుగా పవిత్ర జలాలతో కలశాలకు అభిషేకం నిర్వహించగా, వేలాది మంది భక్తులు చేసిన 'గోవింద నామస్మరణ'తో పరిసర ప్రాంతాలు పిక్కటిల్లాయి. ఆలయ శిఖరంపై జరిగిన ఈ అద్భుత ఘట్టాన్ని భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. శిఖర దర్శనం పాప వినాశనం వైభవంగా సాగిన మహా కుంభాభిషేకం.

**స్వామివారిని దర్శించుకున్న మంత్రి దంపతులు**
ఈ మహోన్నత ఘట్టానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని మాధురి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదాశీర్వచన కార్యక్రమంలో పండితులు మంత్రి దంపతులకు శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ మహోత్సవంలో భాగంగా మహన్యాస శ్రీ మహాలక్ష్మి, శ్రీ సుదర్శన నరసింహ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం మరియ మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "చినజీయర్ స్వామి పావన హస్తాల మీదుగా ఈ కుంభాభిషేకం జరగడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. స్వామివారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనసారా ప్రార్థించాను."

**ప్రముఖుల రాకతో భారీగా భక్తులతో కిటకిటలాడింది**
కుంభాభిషేకం అనంతరం భక్తులందరికీ మహా అన్నదానం ను స్వీకరించారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో మురిసిపోయింది.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్,టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, , డీసీసీ అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, సర్పంచ్ లకావత్ లక్ష్మి,ఉప సర్పంచ్ మారగాని అశోక్, శివాలయ వ్యవస్థాపకులు మారగని శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ,పలువురు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు మరియు వివిధ విభాగాల అధికారులు తదితరులుపాల్గొన్నారు..

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతు వారోత్సవం



**భూదాన్ పోచంపల్లి, మే 6 (జనంసాక్షి):**
ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యం లో బుధవారం రైతు వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధ తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ ఇందిరా ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి శైలజ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్ల స్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి నల్లకిష్టమ్మ, సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్, సీఈవో బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్ మే 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రక్తదానం ప్రాణదానంతో సమాన మని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీసీహెచ్ఎస్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటే శ్వరరావు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువత, నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ప్రతిఒక్కరూ రక్తదానం చేసిమరొకరి ప్రాణాలు కాపాడటం అలవాటు చేసుకోవాలన్నారు. రక్తదానం చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారిని కాపాడటంతో పాటు ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. తొలుత పాయం జన్మదినం సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఉపసర్పంచ్లతో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో ఉన్న రెండు గుర్తుతెలియని మృత దేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించ బడ్డాయి. ఇటీవల మధిర జి.ఆర్.పీ పోలీస్ పరిధిలోని జగ్గయ్యపేట రైల్వే లైన్ వద్ద ఒక వ్యక్తి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది. అదే విధంగా ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలోని మద్దులపల్లి వద్ద సాగర కాలువలో మరో మగ మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో బయటపడింది. ఈ రెండు మృతదేహాలను పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు. మృతుల కోసం ఎవరూ ముందుకు రాకపోవడంతో, పోస్టుమార్టం అనంతరం అనాధ మృత దేహాలుగా పరిగణించి అంత్యక్రియలు నిర్వహించాలని పోలీసులు నిర్ణ యించారు. ఈ మేరకు అన్నం ఫౌండేషన్‌కు లిఖితపూర్వకంగా సమా చారం అందించారు. పోలీసులు, వైద్యశాల సిబ్బంది సమక్షంలో అన్నం ఫౌండేషన్ సభ్యులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని తెల్ల వస్త్రంలో చుట్టి, పూలదండలతో గౌరవ నివాళులు అర్పించి బల్లేపల్లి వైకుంఠధా మానికి తరలించారు. అక్కడ సంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సహా సిబ్బంది పాల్గొన్నారు.

## వేతన ఒప్పందానికి వ్యతిరేకంగా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ వంటావార్పు





**బూర్గంపహాడ్ మే 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 42 రోజులుగా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్షలు చేస్తున్న సంగతి పాఠకులకు విధితమే. మంగళవారం రాత్రి జనరల్ బాడీ మీటింగ్లో గుర్తింపు సంఘం వేతన ఒప్పంద వివరాలు వెల్లడించిన తర్వాత కాంట్రాక్టు కార్మికులు వేతన ఒప్పందానికి వ్యతిరేకంగా పీఎం 6 గేటు వద్ద వంటావార్పు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. వేతన ఒప్పందంలో కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని సీ షిఫ్ట్ కార్మికులు విధులు బహిష్కరించడంతో అదే సమయంలో ఓ కాంట్రాక్టర్ కార్మికులను లోనికి పంపే ప్రయత్నం చేశారని...ఆ క్రమంలో జరిగిన తోపులాటలో ఓ కార్మికుడి తలపై రాడ్డుతో వెనుక నుంచి దాడిచేయడంతో తలకు తీవ్రగాయమైందని.. స్థానికులు అతన్ని ఆసుపత్రికి పంపినట్లు కార్మికులు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులపై ఇలాంటి దాడుల చేయడం అన్యాయమని, తమకు న్యాయం జరిగేంతవరకు నిరసన తెలుపుతామని కాంట్రాక్టు జేఏసీ కార్మిక నాయకులు పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజాము వరకు వంటావార్పుతో కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలుపుతూనే ఉన్నారు. నిరసన అనంతరం కాంట్రాక్టు కార్మికులతో యాజమాన్యం, గుర్తింపు సంఘం చర్చలు జరిపి మూడు రోజుల పాటు సమ్మెను వాయిదా వేయాలని అడిగారని... కాంట్రాక్టు కార్మికులు ఆ మేరకు అంగీకారం తెలిపారని, సమస్య పరిష్కారం కాకపోతే గడువు తర్వాత తిరిగి సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు స్పష్టం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్.కె. చాంద్

**రామన్నపేట, మే 6 (జనంసాక్షి):**
మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణమలిదశ ఉద్యమకారుడు అయిలపురం స్కైలాబ్ కుమార్తె వివాహ వేడుకలు స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. చాంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నోముల శంకర్ రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి, వరికల్ గోపాల్మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్ సాబ్, మాజీ మండల ఉపాధ్యక్షులు మద్దెగల్ల నరసింహ ఉద్యమ నాయకులు మురళి, కైరంకొండ సంతోష్, దండిగ.నరసింహ తదితరులు పాల్గొన్నారు.



### రైతులు సేంద్రియ ఎరువులు వాడి

# నేలతల్లి ఆరోగ్యం కాపాడాలి

## శాస్త్రవేత్త డా. హేమంత కుమార్



కల్లూరు మే 06(జనంసాక్షి)
వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తల సూచనల మేరకు ఆధునిక సాంకేతిక యాజమాన్య పద్ధతులను అవలంబిస్తూ వ్యవసాయ పంటల సాగులో రైతులు సేంద్రియ ఎరువులను ఉపయోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుతూ పంటల దిగుబడిని సాధించాలని అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్, తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కొర్లగూడెం రైతు వేదికలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం. నీరజా దేవి గ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు. రైతులు పంట మార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ తగు సూచనలు అందించారు. డా. ఎ. శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతోపాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాదా బత్తుల రూప, కొర్లగూడెం సర్పంచ్ ఎమ్. నాగజ్యోతి , వ్యవసాయ విస్తరణాధికారి కె. వేంకట రమణ, డిసిసి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ వి. ప్రవీన్ కుమార్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ బి. సత్యనారాయణ, పలువు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### చైర్మన్, కమిషనర్ హామీతో

# సమ్మె విరమించిన మున్సిపల్ కార్మికులు

**కల్లూరు మే 06(జనంసాక్షి)**
తొమ్మిది నెలల జీతాలు విడుదల చేయాలని ఈనెల రెండవ తేదీ నుండి మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేపట్టడం జరిగింది. బుధవారం మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,, కమిషనర్ సిహెచ్ రాజశేఖర్. పలువురు కౌన్సిలర్ తో కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. కార్మికులు, కార్మిక సంఘం నాయకులతో మాట్లాడి రెండు రోజుల్లో రెండు నెలల వేతనాలు చెల్లించి తదుపరి నెల రోజుల్లో మిగతా పెండింగ్ వేతనాలు పూర్తిస్థాయి లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కార్మికులు సుముఖత వ్యక్తం చేయడంతో చైర్మన్ , కమిషనర్ కార్మికులకు నిమ్మరసం ఇచ్చి సమ్మె విరమింప చేశారు .హామీతో బుధవారం సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా నాయకులు తోట రామాంజనేయులు,కల్లూరు మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు , దాసరి సుధారాణి, భూక్య రాంబాయి,గుండ్ల పుల్లారావు , కాంగ్రెస్ నాయకులు శీలం కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, కార్మిక సిబ్బందిచింతపల్లి శ్రీను, గొల్లమందల యశోద అంజలి, మణిరాజ్, చిన్న, సుధాకర్, కంభంపాటి ప్రకాష్,కట్ట నరసింహారావు, బాబు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులన్నీ వాటర్ ట్యాంక్ సెంటర్‌కు రావాలి

## చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు

### నల్గొండ డిపో మేనేజర్ రమణ కు వినతిపత్రం అందజేత..

**చండూరు, మే 6 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండుకు ప్రతిరోజు అనేక బస్సులు తిరుగుతుంటాయని, అందులో కొన్ని బస్సులు నల్గొండ నుండి చండూరుకు వచ్చే లోకల్ బస్సులు చండూరు బస్టాండ్ లోనే ప్రయాణికులను దింపుతున్నాయని, చండూరు బస్టాండ్ టౌన్ కు దూరంగా ఉంటుందని, కావున ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని, లోకల్ బస్సులన్నీ చండూరు వాటర్ ట్యాంక్ దగ్గరికి వచ్చి దింపాలని మరియు ఉదయం నల్లగొండకు వెళ్లే బస్సులు వాటర్ ట్యాంక్ దగ్గరకు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలని నల్గొండ డిపో మేనేజర్ రమణకు చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించిన నల్లగొండ డిపో మేనేజర్ రమణ రెండు రోజుల్లోనే మీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు కటకం రమేష్, బుషిపాక వాసు, కో ఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, గజ్జల కృష్ణారెడ్డి, బోడ. విజయ్ తదితరులు ఉన్నారు.





### ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది

#### మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు

**చండూరు, మే 6 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీలోని లకినేనిగూడెం 3వ వార్డుకు చెందిన పాశం యాదిరెడ్డి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా పాశం యాదగిరి రెడ్డి దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో–ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం మరియు బిల్ కలెక్టర్ జి. రమేష్ పాల్గొనడం జరిగింది.

# ధాన్యములో... తరుగు పేరుతో దోపిడి

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## జెర్రిపోతుల ధనంజయ

చండూరు, మే 6 (జనంసాక్షి)
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం అమ్ముకునేందుకు తెచ్చిన వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ఎప్పుడు వర్షం వచ్చి ధాన్యం తరుస్తుందోనని భయాందోళనలో రైతులు ఉన్నారని తెలిపారు. వరి కోతలు ముగింపు దశకు వచ్చిన ఇప్పటివరకు 50% కూడా ధాన్యం కొనుగోలు చేయలేదని, ధాన్యపు రాశుల వద్ద రైతులు పడిగాపులు గాయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు తరుగు పేరుతో బస్తాకు అదనపు తూకం వేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు అమ్ముకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి 20 రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కొనుగోలు కేంద్రం వద్ద రైతులు సుమారు 250 రాసులు పోసుకున్నారని ఆయన అన్నారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా వాహనాల కొరత లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు చూడాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు . ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాలో డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం చండూరు మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య. కే. నరసింహ, స్వామి, రైతులు ఓర్స్ మల్లయ్య, రాజశేఖర్, సంతోష, సైదులు, యాదయ్య,తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం: పడిశాల నాగరాజు



**మునగాల, మే 6 (జనంసాక్షి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పడిశాల నాగరాజు అన్నారు. మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రతి పేదవాడికి సరైన న్యాయం జరిగే విధంగా రూపొందించారని ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటు కాకుండా ఆయన చూపిన మార్గంలో నడిచి భవిష్యత్తును నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి ముత్యాలు సార్, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్, వెంకన్న, శివ పాల్గొన్నారు.

# అన్నదాతల చెంతకు 'ప్రగతి ప్రణాళిక'

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా,వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు వారము కార్యక్రమం



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు వారము కార్యక్రమం మార్కెట్ ఛైర్మెన్ బెల్లంకొండ విజయ లక్ష్మి నరసింహారావు అధ్యక్షన బుధవారం, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రగతిపై నివేదిక, ఇతర కార్యక్రమాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి సన్నీ మాట్లాడుతూ, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వారి శాఖలలో అభివృద్ధి , రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, రైతుల ఆదాయం పెంపు, ఉత్పాదకత వృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి లక్ష్యాలను ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ, సహకారంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి. అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సంక్షేమం కోసం పలు ముఖ్యమైన కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఈ శాఖ ముఖ్యంగా రైతులకు సరైన ధర, మార్కెట్ సదుపాయాలు, మధ్యవర్తుల దోపిడీ నుంచి రక్షణ వంటి లక్ష్యాలతో పనిచేస్తుంది.తెలిపారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి జావేద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు అందే రామకృష్ణ, మధుసూదన్ రెడ్డి, కొడాలి పట్టయ్య , సంజీవరెడ్డి, సైదిరెడ్డి ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు రహీం , నేరేడుచర్ల మండల వెటర్నరీ డాక్టర్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు, సీఈవోలు నేరేడుచర్ల మున్సిపల్ పరిధి కౌన్సిలర్లు సర్పంచులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.




### జేఈఈ బీ-ఆర్క్ 2026లో

# స్టెమ్ స్పార్క్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం, మే 6, (జనంసాక్షి) :**
జేఈఈ బీ-ఆర్క్ 2026 ఫలితాల్లో స్టెమ్ స్పార్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో 468 ర్యాంక్ సాధించిన విద్యార్థి ప్రతిభ ప్రత్యేకంగా నిలిచింది. జేఈఈ బీ-ఆర్క్ ఁ బీ-ప్లానింగ్ విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధిస్తూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. టాప్ ర్యాంకుల జాబితాలో 468, 884, 993, 1910, 1966, 1983, 2178, 2234, 3267, 3541, 4035, 4842, 5112, 5749 వంటి ర్యాంకులు నమోదు కావడం విశేషం. ఇదే సమయంలో జేఈఈ మెయిన్‌లో 393 ర్యాంక్ సాధించిన విద్యార్థి కూడా బీ-ఆర్క్ ఁ బీ-ప్లానింగ్ విభాగాల్లో అర్హత సాధించాడు. ఈ ఫలితాలతో విద్యార్థులకు దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలు అయిన ఎన్ఐటీ, ఐఐటీ తదితరాల్లో ప్రవేశాలకు అవకాశాలు లభించనున్నాయి. స్థానికంగా పలు పాఠశాలలు, కోచింగ్ సెంటర్లకు చెందిన విద్యార్థులు ఈ విజయాలను సాధించడం గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

## చండూరు డివిజన్ కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**చండూరు, మే 6 (జనంసాక్షి)**
చండూరు డివిజన్ కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి కోరారు. బుధవారం అతను చండూరు లో మాట్లాడుతూ... రైతులు మొక్కజొన్న పంటను పండిస్తున్నప్పటికీ, సరైన మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు తమ పంటను తక్కువ ధరలకు దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుతున్నదని కావున ఈ ప్రాంతంలో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సంబంధిత అధికారులను మనవి చేస్తున్నామన్నారు. ఇక్కడ మార్కెట్ ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కనీస మద్దతు ధర (ఎమ్మెస్ పి) లభించి, వారి కష్టానికి తగిన ఫలితం దక్కుతుందని మార్కెట్‌లో తగిన తూకం యంత్రాలు, గిడ్డంగి సౌకర్యాలు, తక్షణ చెల్లింపుల వంటి సౌకర్యాలను కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోటి శ్రీను, జిల్లా సత్తయ్య, జక్కర్తి లక్ష్మయ్య, పిట్టల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## డి.ఎస్.పి.ని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

**భద్రాచలం మే 06 (జనంసాక్షి)**
భద్రాచలం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రతినిధులు బుధవారం స్థానిక డి.ఎస్.పి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు డి.ఎస్.పి. కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, పోలీసు యంత్రాంగానికి, న్యాయవాదులకు మధ్య ఉండాల్సిన సమన్వయంపై చర్చించారు. శాంతిభద్రతల పరిరక్షణలో, న్యాయ విచారణ ప్రక్రియలో పోలీసు శాఖకు బార్ అసోసియేషన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఈ సందర్భంగా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోడాలి శ్రీనివాసన్, కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, లేడీ రిప్రజెంటేటివ్ ఎం. తరుణీ, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, కె. శ్రీమన్నా రాయణ, ఎం.వి.రమ, కె. భాస్కరరావు, రవితేజ, వి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట

### ప్రతిష్టకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు





**బూర్గంపహాడ్ మే 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీ పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభప్రతిష్టా కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరై పూజల్లో పాల్గొన్నారు. రేగాకు ఆలయకమిటీ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అర్చకులు, వేదపండితులు ధ్వజస్తంభ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి హోమాలు చేసి ప్రతిష్ట చేశారు. ఆలయ అభివృద్ధికి రేగా కాంతారావు రూ. 50వేలు ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి, ఉపసర్పంచ్ యారం పున్నారెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, పాలెం దివాకర్రెడ్డి, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సహకార సంఘం పాలకవర్గం సభ్యులు

**పి.ఏ.పల్లి, మే 06(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి తో పాటు పాలకవర్గం సభ్యులు బుధవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు.గత డిసెంబర్ నెల 19వ తేదీన సింగిల్ విండో పాలక వర్గాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ విషయమై పలువురు సింగిల్ విండో చైర్మన్లు హైకోర్టు ను ఆశ్రయించడంతో తిరిగి పాత పాలకవర్గాలకు పదవి బాధ్యతలు అప్పగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో జిల్లా సహకార సంఘం అధికారి ఆదేశాల మేరకు బుధవారం చైర్మన్ తో పాటు, పాలక వర్గం సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు.సింగిల్ విండో చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మణిపాల్ రెడ్డి ని గ్రామస్తులు, రైతులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి మద్దిమడుగు ప్రభాకర్,సొసైటీ ఉపాధ్యక్షులు సీతారాం,సభ్యులు సిరాసువాడ శ్రీను,మద్దిమడుగు అచ్యుత్,రమేష్, రామకృష్ణ చారి,ఆంజనేయులు,నారాయణ, అంజమ్మ, శైలజ, అమ్లి, సిబ్బంది పంకేష్,లావణ్య పాల్గొన్నారు.

### పెంచిన గ్యాస్, పెట్రో ధరలు

# వెంటనే తగ్గించాలని సిపిఐ ధర్నా



**బూర్గంపహాడ్ మే 06 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఆ పార్టీ నాయకులు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెట్రో ధరలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని అందులో భాగంగా ఈ నిరసన చేపట్టడం జరిగిందన్నారు. సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతుందని, ధరల పెంపుపై ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వాలు ప్రజల హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, తక్షణమే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి సామాన్యులకు ఊరటనివ్వాలని లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నల్లజాల సత్యనారాయణ, అలవాల సీతారాంరెడ్డి, సొల్లు పుల్లయ్య, సిద్దారపు సుబ్బారెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, ముదిగొండ బాలకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కాటూరి రాము, కుంజా నాగరాజు, భూక్యా నాగేశ్వరరావు, బద్ర, సింగబోయిన వెంకటేశ్వర్లు, పెనుబల్లి మండల కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.